www.nagaranijam.com
PRGI/RNI NO : APTEL/2013/54450

# నగరనిజం జిల్లా అనుబంధం

Published From Rangareddy, Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

Volume : 13 | Issue : 336 | Rangareddy | Editor : Yela Purushotham | 23 Monday,February,2026 | Pages : 4+ | Price : 3/-

## భువన్ పరిశోధనా వ్యవసాయ క్షేత్రంలో నూతన గేట్ల ప్రారంభం



హయత్ నగర్, 22, ఫిబ్రవరి (నగర నిజం) :వ్యవసాయ పరిశోధన విద్య విభాగం కార్యదర్శి, భారతీయ వ్యవసాయ పరిశోధనా మండలి డైరెక్టర్ జనరల్ డాక్టర్ ఎం ఎల్ జాట్ హయత్ నగర్‌లోని భారతీయ వ్యవసాయ పరిశోధనా మండలి కేంద్ర శుష్క ప్రాంతాల పరిశోధనా సంస్థకు చెందిన భువన్ పరిశోధనా వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా పరిశోధనా క్షేత్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన గేట్లను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో స్థానిక భారతీయ వ్యవసాయ పరిశోధనా మండలి సంస్థల డైరెక్టర్లు పాల్గొన్నారు. సందర్శనలో భాగంగా డాక్టర్ ఎం ఎల్ జాట్ పరిశోధనా క్షేత్రంలో మొక్క నాటకం చేశారు.తదనంతరం కేంద్ర శుష్క ప్రాంతాల పరిశోధనా సంస్థ సిబ్బందితో పరస్పర చర్చ సమావేశం నిర్వహించారు. సమావేశ ప్రారంభంలో సంస్థ డైరెక్టర్ డాక్టర్ వి కె సింగ్ పరిశోధనా క్షేత్రంలో ఉన్న సదుపాయాలు, కొనసాగుతున్న పరిశోధనా కార్యక్రమాలపై వివరించారు.కేంద్ర శుష్క ప్రాంతాల పరిశోధనా సంస్థ ప్రాంతానుగుణ సాంకేతిక అభివృద్ధి కార్యక్రమాలు, రైతులను శక్తివంతం చేసే సామర్థ్య వృద్ధి కార్యక్రమాలపై డాక్టర్ ఎం ఎల్ జాట్ అభినందనలు తెలిపారు. సంస్థ సాధించిన విజయాలను సమగ్రంగా లిఖితపూర్వకంగా నమోదు చేసి సంస్థకు గుర్తింపు వచ్చేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. వాతావరణ మార్పులకు అనుగుణమైన వ్యవసాయం, సహజ వనరుల నిర్వహణ రంగాల్లో జాతీయ ప్రాధాన్యాలకు అనుసంధానంగా రైతు కేంద్రిత, విస్తరించగల పరిష్కారాలపై దృష్టి సారించాలని సిబ్బందిని ప్రోత్సహించారు.

## మహనీయులకు 80వ జ్ఞానమాల కార్యక్రమం నిర్వహణ





నగరనిజం న్యూస్,మేడ్చల్ మల్కాజ్గిరిజిల్లా, జవహర్‌నగర్, 22 ఫిబ్రవరి :గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని జవహర్ నగర్లోని బాలాజీ నగర్ చౌరస్తాలో ఆదివారం భారత రాజ్యాంగ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో మహనీయులకు 80వ జ్ఞానమాల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజ్యాంగ పరిరక్షణ, సామాజిక న్యాయం అంశాలపై పలు ప్రసంగాలు నిర్వహించారు.సమితి నిర్వాహకులు మహంకాళి భిక్షు మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 77 సంవత్సరాలు గడిచినా రాజ్యాంగంలో పొందుపరిచిన హక్కులను ప్రజలు పూర్తిస్థాయిలో అనుభవించే పరిస్థితి ఇంకా ఏర్పడలేదన్నారు. దేశాన్ని మనమే పాలిస్తున్నామని చెప్పుకుంటున్నా సామాజిక వివక్షత ఇంకా కొనసాగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగంలో హక్కులు నిర్దిష్టంగా పొందుపరిచినప్పటికీ వాటిని అమలు చేసే విధానంలో లోపాలు ఉన్నాయని పేర్కొన్నారు.B.R. Ambedkar రాజ్యాంగాన్ని రచించి పార్లమెంటులో ప్రవేశపెట్టిన సందర్భంలో సమానత్వం రాజ్యాంగంలో ఉన్నప్పటికీ సమాజంలో లేదని స్పష్టం చేశారని గుర్తు చేశారు. సామాజిక న్యాయం స్థాపించాలంటే రాజ్యాంగ హక్కులను అమలు చేయాలని, దళితులు రాజ్యాధికారం చేపట్టినప్పుడే వారి స్థితిగతులు మారుతాయని ఆయన అభిప్రాయాన్ని ప్రస్తావించారు.నివాస హక్కు, కనీస వేతనాల చట్టం, సమాచార హక్కు, ఉపాధి హామీ చట్టం, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, బాల్య వివాహాల నివారణ వంటి అంశాలు సమాజ మార్పుకు కీలకమని వక్తలు పేర్కొన్నారు. ప్రజలకు తమ హక్కులను అనుభవించేందుకు అనుకూల వాతావరణం కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జవహర్ నగర్ వ్యవస్థాపకులు రావులకోరు నరసింహ గౌడ్, కోయడ వెంకటేష్, కొమ్ము ఇలాకాంత్, బిర్రు యాకస్వామి, ఆనంద ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు. స్థానిక ప్రజలు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఆంధోళ మైసమ్మ దేవాలయం పక్కన లకాసా రెస్టారెంట్ ఘనంగా ప్రారంభం





చౌటుప్పల్ మండలం, 22, ఫిబ్రవరి (నగర నిజం) : చౌటుప్పల్ మండలం మల్కాపురం గ్రామ పరిధిలో జాతీయ రహదారిలో ఉన్న ఆంధోళ మైసమ్మ దేవాలయం పక్కన నూతనంగా ఏర్పాటు చేసిన లకాసా రెస్టారెంట్ ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు హాజరై రిబ్బన్ కట్ చేసి జ్యోతి ప్రజ్వలన చేశారు.ఈ సందర్భంగా కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి సౌకర్యవంతమైన భోజన కేంద్రాలు ఏర్పాటు కావడం స్థానిక ఉపాధికి, ప్రజల అవసరాలకు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. నాణ్యమైన ఆహారం అందించడంతో పాటు పరిశుభ్రత పాటించాలని సూచించారు.అనంతరం రెస్టారెంట్ నిర్వాహకులు మాట్లాడుతూ, తమ వద్ద ఇండియన్, చైనీస్, తెలుగు రాష్ట్రాల ప్రత్యేక వంటకాలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ముఖ్యంగా చేపల పులుసు ప్రత్యేకంగా లభిస్తుందని చెప్పారు. విశాలమైన ప్రాంగణం, మంచి వంటశాల ఏర్పాట్లతో వినియోగదారులకు మెరుగైన సేవలు అందించేందుకు సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు

## ముఖ్యమంత్రిని కలిసిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు టీ.వెంకట్ రాజ్





వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 22 నగరనిజం : వికారాబాద్ జిల్లా వికారాబాద్ మున్సిపల్ కేంద్రంలోని అనంతగిరి హరిత రిసార్ట్స్ లో జరుగుతున్న ఏపీ,తెలంగాణ డిసిసి అధ్యక్షుల శిక్షణ శిబిరం కార్యక్రమంలో పాల్గొనడానికి వికారాబాద్ విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని శ్రీ అనంత పద్మనాభ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీలోని హేలిప్యాడ్ వద్ద జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులైన మున్సిపల్ చైర్ పర్సన్ అనన్య, వైస్ చైర్ పర్సన్ అర్ధ సుధాకర్ రెడ్డి, వికారాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ చాపల శ్రీనివాస్ ప్రజా ప్రతినిధులు స్థానిక కాంగ్రెస్ కౌన్సిలర్ శ్రీకాంత్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు అభిలాష్ రెడ్డితో కలిసి కరచలనం అందించి, స్వాగతం పలికిన వికారాబాద్ మున్సిపల్ 21 వార్డ్ ఎమ్ఐ జి కాలనికి చెందిన టీ. వెంకట్ రాజ్..

## తాడూర్ కేజీబీవీ ఏఎన్ఎం షాహిన్ సుల్తానాకు ఉత్తమ ఉద్యోగ పురస్కారం




నాగర్ కర్నూల్ జిల్లా ఫిబ్రవరి 22 ( నగరనిజం ప్రతినిధి ఎర్రం నాగేంద్రం) పరిధిలోని తాడూర్ మండల కేంద్రంలో ఉన్న కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ఏఎన్ఎమ్‌గా విధులు నిర్వహిస్తున్న షాహిన్ సుల్తానా ను నాగర్ కర్నూల్ డివిజన్ ఉత్తమ ఏఎన్ఎమ్‌గా ఎంపికై ప్రశంసలు అందుకున్నారు. విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేస్తూ విద్యార్థుల ఆరోగ్య సంరక్షణలో విశేష సేవలు అందిస్తున్నందుకు ఆమెకు ఈ గౌరవం లభించింది.జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శనివారం నిర్వహించిన జిల్లా స్థాయి కేజీబీవీ బాలికల “ల్యూమినస్ లీగ్ కేజీబీవీలు” ప్రేరణ కార్యక్రమంలో ఆమెను ఘనంగా సన్మానించారు. జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ అమరేందర్, డిఇఓ రమేష్ కుమార్, కార్యాలయ కార్యనిర్వహణాధికారి చంద్రశేఖర్, జీసీడీవో శోభారాణి, ఫైనాన్స్ ఆఫీసర్ మధుసూదన్ రెడ్డి, మండల విద్యాధికారి త్యాగరాజు తదితరులు ఆమెకు ప్రశంసా పత్రం అందజేసి అభినందనలు తెలిపారు. కేజీబీవీలో చదువుతున్న బాలికల ఆరోగ్య సంరక్షణకు ప్రత్యేక ప్రాధాన్యతనిస్తూ, యుక్తవయస్సు బాలికల వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించడం, ఆరోగ్య సమస్యలను నిరంతరం పర్యవేక్షించడం, అవసరమైన సమయంలో తక్షణ వైద్య సహాయం అందించడం వంటి అంశాల్లో షాహిన్ సుల్తానా విశేష కృషి చేస్తున్నారని అధికారులు తెలిపారు. విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటేనే చదువులో చురుకుదనం పెరుగుతుంది అనే నమ్మకంతో ఆమె ఎల్లప్పుడూ పాఠశాలలో అందుబాటులో ఉండి సేవలందిస్తున్నారని పేర్కొన్నారు.షాహిన్ సుల్తానా ఉత్తమ ఏఎన్ఎమ్‌గా ఎంపిక కావడం పట్ల కేజీబీవీ విద్యార్థినులు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. ఈ గుర్తింపు తనకు మరింత బాధ్యతను కలిగించిందని, భవిష్యత్తులో కూడా విద్యార్థినులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కట్టుబడి ఉంటానని సన్మానితురాలు షాహిన్ సుల్తానా తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యాలయ ప్రత్యేక అధికారి విజయతో పాటు సిబ్బంది, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## పొంగులేటి శ్రీనివాసరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన యలమంచి ఉదయ్ కిరణ్



కుత్బుల్లాపూర్, 22 ఫిబ్రవరి (నగర నిజం ప్రతినిధి): యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు ఌ చైర్మన్, అలాగే మియాపూర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి యలమంచి ఉదయ్ కిరణ్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార మరియు పౌర సంబంధాలశాఖల గౌరవ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశాడు.ఈ భేటీ స్నేహపూర్వక, గౌరవపూర్వక వాతావరణంలో జరిగింది. పరస్పర సాన్నిహిత్యం, ప్రజా సేవ పట్ల నిబద్ధత, అభివృద్ధి లక్ష్యాలపై దృష్టి సారిస్తూ ఇరువురూ విస్తృతంగా చర్చించారు. ప్రజల సంక్షేమం కోసం సమిష్టిగా కృషి చేయాలనే ఆలోచనను మంత్రి మరియు ఉదయ్ కిరణ్ పంచుకున్నారు. ముఖ్యంగా మియాపూర్ పరిసర ప్రాంతాల్లో అవసరమైన అభివృద్ధి పనులు, పౌర సదుపాయాల మెరుగుదల, సేవా కార్యక్రమాల విస్తరణ వంటి అంశాలపై చర్చ సాగింది.యలమంచి ఉదయ్ కిరణ్ మాట్లాడుతూ -- “మా యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా పేద, నిరుపేద కుటుంబాలకు విద్య, వైద్యం, ఆహార పంపిణీ, ఉద్యోగ మార్గదర్శకత వంటి సేవలు నిరంతరం అందిస్తున్నాం. రాష్ట్ర ప్రభుత్వ అభివృద్ధి దిశలో మేము కూడా మా వంతు సహకారం అందిస్తాం” అని తెలిపారు.మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఈ సందర్భంగా యువత సామాజిక సేవా రంగంలో ముందుకు రావాలని, సమాజం అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు చేయాలని సూచించాడు.కార్యక్రమంలో మధు, వంశీ, ప్రవీణ్, నాగసాయి, రత్నచారి, రాము తదితరులు పాల్గొని కార్యక్రమ విజయవంతం కావడానికి సహకరించారు.సభ చివరగా ఉదయ్ కిరణ్ మంత్రి ని శుభాకాంక్షల పూలమాలతో సత్కరించి, సేవా కార్యక్రమాలకు ధన్యవాదాలు తెలిపాడు.ఈ భేటీ ప్రజా సేవా భావనతో నిండినదిగా, అభివృద్ధి దిశలో కొత్త ఉత్సాహం నింపినదిగా పలువురు అభిప్రాయపడ్డారు.

# నేడు... ఛలో రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్

**ఆర్ఎన్ఐ రిజిస్ట్రేషన్ కలిగిన అన్ని పత్రికలకు అక్రిడిటేషన్లు ఇవ్వాలి**

**ఆందోళనకు జర్నలిస్టులంతా భారీ సంఖ్యలో పాల్గొనాలి**

**జర్నలిస్టులకు టీడబ్ల్యూజేఎఫ్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు పంది శ్రీను పిలుపు**



ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 22 ( నగరనిజం ) : రాష్ట్ర ప్రభుత్వం వర్కింగ్ జర్నలిస్టుల గుర్తింపు విషయంలో నిర్లక్ష్యం వహిస్తూ.. జర్నలిస్ట్ సమాజాన్ని అవమానించే విధంగా నిర్ణయాలు తీసుకుంటుందని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ( టీడబ్ల్యూజేఎఫ్ ) ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ఉపాధ్యక్షులు పంది శ్రీను ఆదివారం ఒక ప్రకటనలో ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం వర్కింగ్ జర్నలిస్టుల గుర్తింపు విషయంలో నిర్లక్ష్యం వహిస్తూ.. జర్నలిస్ట్ సమాజాన్ని అవమానించే విధంగా నిర్ణయాలు తీసుకోవడం సరైంది కాదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 44 వేలకు పైగా అక్రిడిషన్ కార్డులు ఇవ్వనున్నట్లు ప్రకటించినప్పటికీ కేవలం ఎంపానల్మెంట్ కలిగిన కొన్ని పత్రికలకు, ఛానల్లకు మాత్రమే ఇస్తూ మిగతా పత్రికలకు అన్యాయం చేస్తున్నారని ధ్వజమెత్తారు. గతంలో ఎంపానల్మెంట్ తో సంబంధం లేకుండా ఆర్ఎన్ఐ గుర్తింపు కలిగిన అన్ని పత్రికలకు ఆయా పత్రికల సర్కులేషన్ ఆధారంగా జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ కార్డులు ఇచ్చారని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు గడిచిన అనేక పత్రికలకు ఇంపానల్మెంట్ చేయకుండా జర్నలిస్టులకు అన్యాయం చేస్తున్నారని వాపోయారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే జర్నలిస్టులందరికీ సరైన న్యాయం చేస్తామని నమ్మబలికిన పాలకులు మీడియా అక్రిడిటేషన్ విషయంలో వివక్ష చూపుతూ చిన్న, మధ్య తరహా పత్రికలకు అన్యాయం చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ వివక్ష కారణంగా స్వరాష్ట్రంలో చిన్న పత్రికల మనుగడ ప్రశ్నార్థంగా మారుతుందని, దీనివల్ల ఎంతోమంది జర్నలిస్టులకు పత్రికల నిర్వహణ భారమవుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచించి ఆర్ఎన్ఐ, పీఆర్జీఐ రిజిస్ట్రేషన్ కలిగి ఉన్న పత్రికలకు అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా డెస్క్ జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల విషయంలో స్పష్టత ఇవ్వాలన్నారు. ఆయా పత్రికలకు ఎంపానల్మెంట్ తో సంబంధం లేకుండా నెలకు కనీసం ఒక అడ్వటైజ్మెంట్ ఇవ్వాలని కోరారు. అర్హులైన జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. జర్నలిస్టుల పట్ల ప్రభుత్వ మొండి వైఖరికి నిరసనగా నేడు రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కావున టీడబ్ల్యూజేఎఫ్ జర్నలిస్టులంతా భారీ సంఖ్యలో హాజరై ఆందోళన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పంది శ్రీను కోరారు.

# నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

## కందుకూరు విద్యుత్ అధికారి, ఏఈ వేణుగోపాల్ రెడ్డి



మహేశ్వరం ఫిబ్రవరి 22, (నగరనిజం) :నేదునూరు సబ్ స్టేషన్ పరిధిలో నేడు (సోమవారం) విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని కందుకూరు విద్యుత్ అధికారి ఏఈ వేణుగోపాల్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. నేదునూరు బాచుపల్లి మన్నెగూడ అల్లికానిపల్లి పెరుగుడ తదితర ప్రాంతాల్లో ఉదయం పది గంటల నుండి మధ్యాహ్నం మూడు గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందన్నారు. కావున విద్యుత్ వినియోగదారులు రైతులు విద్యుత్ సంస్థకు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# ప్రమాదంలో గాయపడిన సామ్రాట్ గుప్తాకు టిడబ్ల్యుజేఎఫ్ అండ



ఖమ్మం,(నాకుర నిజం బ్యూరో)ఫిబ్రవరి 22,రోడ్డు ప్రమాదంలో గాయపడిన టీబీజేపి జిల్లా అధ్యక్షుడు సామ్రాట్ గుప్తాను టిడబ్ల్యుజేఎఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు సంతోష్ చక్రవర్తి, జిల్లా కోశాధికారి అర్వపల్లి నగేష్ లు పరామర్శించారు. ప్రమాదం జరిగిన వెంటనే జిల్లా యూనియన్ నాయకులు స్పందించి ఖమ్మంలోని భవాని హాస్పిటల్‌కు తరలించి అత్యవసర వైద్య పరీక్షలు నిర్వహింప జేశారు. వైద్యుల సూచన మేరకు ఆయన కుడి కాలుకు సాధారణ శస్త్రచికిత్స నిర్వహించగా ప్రస్తుతం ఆరోగ్యం నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు. ఈ సందర్భంగా సంతోష్ చక్రవర్తి వైద్యులతో మాట్లాడి చికిత్స వివరాలు తెలుసుకుని అవసరమైన అన్ని వైద్య సదుపాయాలు అందించాలని సూచించారు. ప్రమాద సమాచారం అందుకున్న జిల్లా నాయకులు వంగ పుంగమ గౌడ్, కందరబోయిన నాగకృష్ణ సంఘటన స్థలానికి చేరుకుని సామ్రాట్ గుప్తాను ఆసుపత్రికి తరలించడంలో సహకరించారు. అనంతరం శస్త్రచికిత్స పూర్తయ్యాక ఆయననువైద్యుల సూచన మేరకు విశ్రాంతి కోసం తన నివాసానికి తరలించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు సంతోష్ చక్రవర్తి సామ్రాట్ గుప్త కు వైద్య సేవల సహకారం అందించిన జర్నలిస్టు మిత్రులను అభినందించారు. టిడబ్ల్యూజేఎఫ్ (హెచ్ 2843) కుటుంబం ఎప్పుడూ ఐక్యంగా ఉండాలని, ఇలాంటి ప్రమాదకర ఘటనలు జరిగినప్పుడు పరస్పర సహకారం మరింత బలపడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా నాయకులు మరియు పలువురు సీనియర్ జర్నలిస్టులు పాల్గొన్నారు.

# ఏదులాపురం మున్సిపాలిటీనీ ఆదర్శంగా తీర్చిదిద్దాలి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**ఏదులాపురం మున్సిపల్ పాలకవర్గం సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి పొంగులేటి**







ఖమ్మం :(నగర నిజం బ్యూరో)ఫిబ్రవరి,22:ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులను చేపట్టాలని రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌరసంబంధాల, గృహ నిర్మాణ శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదివారం ఏదులాపురం మున్సిపాలిటీలో నూతనంగా ఎన్నికైన పాలకవర్గం, మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్ లకు నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు. మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ఏదులాపురం మున్సిపాలిటీ కి నూతనంగా చైర్ పర్సన్ గా ఎంపికైన అనిత, వైస్ చైర్మన్ నవీన్, నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్ లకు అభినందనలు తెలిపారు. ఏదులాపురం మున్సిపల్ ఎన్నికల ప్రక్రియ ముగిసిందని, ఎన్నికల వరకే రాజకీయాలు ఉంటాయని, ఎన్నికల తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీల అమలు, అభివృద్ధి కార్యక్రమాలపై మాత్రమే దృష్టి సారించాలని అన్నారు. ఏదులాపురం మున్సిపాలిటీ చాలా విశాలంగా ఉంటుందని, ఇక్కడ ఓపెన్ ప్లేస్ చాలా ఉన్నదని, అనేక మౌళిక వసతుల కల్పన అవసరం ఉందని అన్నారు. రాష్ట్రంలో ఆదర్శవంతమైన మున్సిపాలిటీగా ఏదులాపురంను అభివృద్ధి చేయడం జరుగుతుందని అన్నారు. ప్రతి కౌన్సిలర్ రోజు ఉదయం వార్డు పరిధిలో పర్యటిస్తూ జరిగే పారిశుద్ధ్య పనులను, అభివృద్ధి పనులు పర్యవేక్షించాలని మంత్రి సూచించారు. ప్రతి పని డబ్బుతోనే జరగదని మన పని తీరు ఆధారంగా అనేక మంచి కార్యక్రమాలు అమలు చేయవచ్చని తెలిపారు. వారానికి కనీసం ఐదు రోజులు రెండు గంటల పాటు వార్డులో సమయం గడపాలని అన్నారు. 15 రోజులలో మరొక సమావేశం నిర్వహించి విడతల వారీగా ఎటువంటి అభివృద్ధి పనులు చేపట్టాలి అనే అంశంపై సమావేశం నిర్వహిస్తామని అన్నారు. మున్సిపాలిటీలో క్షేత్రస్థాయి పర్యటనలు ఓపెన్ ప్లాట్లలో నీరు నిలవడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడడం గమనించామని, నాలాల ఆక్రమణల తొలగింపు చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రజా జీవితంలో మనకు వచ్చిన అవకాశాన్ని పేదలకు మంచి చేసేందుకు వినియోగించాలని మంత్రి సూచించారు. ఈ కార్యక్రమంలో మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాధ బాబు, ఏదులాపురం మునిసిపల్ చైర్ పర్సన్ పోకబత్తిని అనిత, వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్, ఏదులాపురం మున్సిపల్ కమీషనర్ మునవర్ అలీ, మునిసిపల్ కౌన్సిలర్లు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నాగర్ కర్నూల్ కుమ్మెర గ్రామంలో రజకులపై రెడ్ల అతి క్రూరదాడి

**రెండు నెలల పసికందు బేబీ మౌనికను హత్య చేసిన హంతకులపై మర్డర్ కేసు నమోదు చేయాలి**





ఖమ్మం: ( నగరం నిజం హీరో) ఫిబ్రవరి 22,ఖమ్మం : బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నాగర్ కర్నూల్ కుమ్మెర గ్రామంలో రజకులపై జరిగిన దాడిని మరియు రెండు నెలల పాపను హత్య చేసిన రెడ్లను కఠినంగా శిక్షించాలని జిల్లా కన్వీనర్ సంగమేశ్వర రావు అధ్యక్షతన కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించడం జరిగినది . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన పొదకంటి రాంబాబు మాట్లాడుతూ రెడ్ల రాజ్యంలో రెడ్లు అహంకార ధోరణితో ఎస్సీ ఎస్టీ బీసీలపై ఆదిపత్యాన్ని చలయించడమే కాకుండా హత్యలకు తెగబడ్డారు . నాగర్ కర్నూల్ లో పసిపాపను హత్య చేసి రెడ్లు వారి అహంకారాన్ని చాటుకున్నారు . పోలీస్ బలముతో రాజ్యం బలంతో చేస్తున్న ఈ అగాత్యాలను బహుజన సమాజం మేల్కొని ఎక్కడికి అక్కడ తిరుగుబాటు చేసి ఈ దుర్మార్గులను శిక్షించే దాకా పోరాటాన్ని కొనసాగించాలని అందుకు విశారదన్ మారాజు ఈ కార్యక్రమాన్ని బాధితులకు న్యాయం జరిగేంతవరకు రాష్ట్రవ్యాప్త ఉద్యమరూపాన్ని కొనసాగిస్తూ అందులో భాగంగా ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈ నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది . ఈ ఆధిపత్య కులాల అహంకారం తగ్గేందుకు దళిత బహుజనులు ఐక్యమై మన రాజ్యం సాధించుకుంటేనే ఈ సమస్యలకు పరిష్కారం అని అన్నారు . చాకలి ఎస్సీ సాధన సమితి ఖమ్మం జిల్లా అధ్యక్షులు దుంపటి నగేష్ మాట్లాడుతూ తక్షణమే పసిపాప హత్యకు బాధ్యులైన హంతకులను శిక్షించాలని లేనియెడల రాష్ట్ర వ్యాప్త ఆందోళన చేస్తామని అన్నారు . మోకు దెబ్బజిల్లా అధ్యక్షులు బండి నాగేశ్వరరావు మాట్లాడుతూ ఇకనైనా బీసీ సమాజం మేల్కొని అడుగడుగునా ఈ కులహంకార వాదులను అడ్డుకోవాలని అన్నారు . ముస్లిం లీగ్ పార్టీ జిల్లా అధ్యక్షులు షేక్ బాజీ బాబా మాట్లాడుతూ తక్షణమే ఈ హత్యకు కారకులైన హంతకులను అరెస్టు చేయకపోతే దేశవ్యాప్త ఆందోళన చేస్తామని అన్నారు . ఈ కార్యక్రమంలో జేఏసీ జిల్లానాయకులు కొర్లపాటి రాఘవులు , ధవా ముత్యాలరావు , కటకం లక్ష్మి , పీటల స్వర్ణ కుమార్ , బీఎస్పీ జిల్లా నాయకులు యాదవ్ తదిరులు పాల్గొన్నారు.

# మధు పార్క్ అపార్ట్మెంట్స్‌లోని కుటుంబాలకు మద్దతుగా బండ్లగూడ మాజీ మేయర్ మద్దెల లత ప్రేమ్ గౌడ్



మొయినాబాద్, ఫిబ్రవరి 22 (నగర నిజం) (రిపోర్టర్ సత్యలింగం గౌడ్): మధు పార్క్ అపార్ట్మెంట్స్ లో వందలాది కుటుంబాలకు పేపర్ నోటిఫికేషన్ ద్వారా మూసి సుందరీకరణ పేరుతో ఇచ్చినటువంటి నోటీసులకు వ్యతిరేకంగా బాధితులకు మద్దతు తెలపడానికి విచ్చేసినటువంటి మాజీ మంత్రివర్యులు హరీష్ రావు అదేవిధంగా మాజీ మంత్రులు సబితా ఇంద్రారెడ్డి ఎమ్మెల్యేలు సుధీర్ రెడ్డి మాధవరం కృష్ణారావు టిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ కార్తీక్ రెడ్డి తో కలిసి మద్దెల లత ప్రేమ్ గౌడ్ బండ్లగూడ మాజీ మేయర్ మట్లాడుతూ ఆ వందలాది కుటుంబాలకు అండగా నిలబడడానికి ఒక పెద్ద భరోసాని ఇవ్వడం . ఈ పిచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్నటువంటి పిచ్చి నిర్ణయాన్ని వెనక్కు తీసుకునేంతవరకు ఈ పోరాటాన్ని కొనసాగించే విధంగా ప్రజలకు అండగా నిలబడే విధంగా టిఆర్ఎస్ పార్టీ నిర్ణయించినది అని అన్నారు.

# నేటి తరం పిల్లలకు సంస్కృతి, సంప్రదాయాలను కాపాడే విద్య అవసరం

**ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి**




వికారాబాద్ జిల్లా తాండూరు మండలం జీనుగుర్తి గ్రామంలో ఏకలవ్య గ్రామీణ్ వికాస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సందీపని గురుకుల ఆవరణలోపలు నూతన భవనాలను ప్రారంభోత్సవం మరియు శంకుస్థాపనల కార్యక్రమంలో తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్, కేంద్ర మంత్రి భూపతి రాజ్ శ్రీనివాస్ వర్మ, ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి, బాగయ్య గార్లతో కలిసి పాల్గొన్న తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి..ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ..మారుమూల ప్రాంతం అయిన జిన్ గుర్తి గ్రామంలో ఏకలవ్య గ్రామీణ్ వికాస్ ఫౌండేషన్ ద్వారా చేస్తున్న సేవలు ఈ ప్రాంత అభివృద్ధికి ఎంతగానో తోడ్పడుతుంది అన్నారు.విద్యను వ్యాపారం చేయకూడదనే ఉద్దేశ్యంతో కొనసాగుతున్న ఏకలవ్య ఫౌండేషన్ కు ఎల్లప్పుడూ తమ వంతు సహకారం ఉంటుంది.ధీర్ఘకాలిక లక్ష్యంతో ఏర్పాటు చేసిన ఈ ఫౌండేషన్ అతి తక్కువ సమయంలోనే భారతదేశంలో ఉన్న అన్ని ప్రాంతల నుండి ప్రముఖులను ఫౌండేషన్ ఒకే వేదిక పైకి తేచ్చింది.భవిష్యత్తులో ఈ ప్రాంతం నుండి దేశానికి నాయకత్వం వహించే ఎంతో మంది నాయకులను, ఐఏఎస్ లను, శాస్త్రవేత్తలను, డాక్టర్స్ ను, లాయర్లను, అధికారులను ఎంతో మంది ప్రముఖులు ఈ ప్రాంతం నుండి దేశానికి ఫౌండేషన్ అందించబోతుంది.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడ అందరికి విద్యను అందించాలనే లక్ష్యంతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్సియల్స్ పాఠశాల మన తాండూర్ లో పనులు ప్రారంభించడం జరిగింది.యువతకు సాంకేతిక విద్యను అందించాలనే ఉద్దేశ్యంతో మన తాండూర్ లో ఏటీసీ సెంటర్ ను ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, అధికారులు, ఏకలవ్య ఫౌండేషన్ విద్యార్థులు పాల్గొన్నారు.

# కవి సామ్రాట్ చిలకబత్తిని వీరబాబుకి ఘన సత్కారం









ఖమ్మం :(నగర నిజం బ్యూరో) ఫిబ్రవరి 22 ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విజయవాడ తుమ్మలపల్లి కళా క్షేత్రం లో ప్రపంచ మాతృభాష దినోత్సవం సందర్భంగా పొట్లూరి హరికృష్ణ సారథ్యంలో జరిగిన ప్రపంచ తెలుగు మహాసభలలో తెలంగాణ రాష్ట్రం ఖమ్మం జిల్లా అనాసాగరం గ్రామమునకు చెందిన కవి కవి సామ్రాట్ చిలకబత్తిని వీరబాబు ప్రతినిధిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా భారత దేశ మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు పాల్గొని ప్రసంగించటం జరిగింది. ప్రతి ఇంటి నుండి తెలుగు మాట్లాడటం పిల్లలకు నేర్పించటం భావ వ్యక్తీకరణ లో తెలుగు వాడటం జరగాలని ప్రవేశ పరీక్షలలో ఉద్యోగ పరీక్షలలో మాతృభాష నుండి ప్రశ్నలు అడిగి మాతృభాష గౌరవం పెంచాలని చట్ట సభలు వివిధ కార్యాలయాలలో తెలుగు వాడకం జరగాలని ఆకాక్షించారు. కార్యక్రమంలో దేశ విదేశాల నుండి వివిధ ప్రాంతాలకు చెందిన కవులు రచయితలు కళాకారులు పాల్గొనటం జరిగింది. ఈ కార్యక్రమంలో కవి సామ్రాట్ చిలకబత్తిని వీరబాబు ని ఘనంగా సత్కరించి ప్రశంసించారు.

# మొయినాబాద్ మున్సిపల్ చైర్మన్‌ని సన్మానించిన కాంగ్రెస్ పార్టీ
# వికలాంగుల విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి. నరసింహ చారి




మొయినాబాద్, ఫిబ్రవరి 22 (నగర నిజం): మొయినాబాద్ మున్సిపాలిటీ నూతన తొలి చైర్మన్ గా ఎన్నికైన షాబాద్ సోనియా దర్శన్ అన్నకి శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ వికలాంగుల విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి. నరసింహ చారి.

# దైవానుగ్రహం ప్రతి ఒక్కరిపై ఉండాలి
# బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి




నగర నిజం ఫిబ్రవరి 22 సంగారెడ్డి జిల్లా జిన్నారం మున్సిపల్ పరిధిలోని తాంబేలు గుట్టపై నూతనంగా నిర్మిస్తున్న శ్రీ శ్రీ శ్రీ జీవన జ్యోతిర్లింగ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి పాల్గొన్నారు.నూతనంగా నిర్మిస్తున్న దేవాలయ అభివృద్ధి కోసం చిమ్ముల గోవర్ధన్ రెడ్డి గారు రూ. 1,51,000/- (ఒక లక్ష యాభై ఒక వేల రూపాయలు) విరాళంగా దేవాలయ కమిటీ సభ్యులకు అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దైవానుగ్రహం ప్రతి ఒక్కరిపై ఉండాలని, సమాజంలో శాంతి, ఐక్యత, సౌభ్రాతృత్వం నెలకొనాలని ఆకాంక్షించారు.మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్, సహా స్థానిక ప్రజాప్రతినిధులు, దేవాలయ కమిటీ సభ్యులు మరియు భక్తులు పాల్గొన్నారు.

# భారతి నగర్ డివిజన్‌లో విజయ ఫ్యూచర్ కిడ్స్
# 22వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహణ




నగర నిజం ఫిబ్రవరి 22 సంగారెడ్డి జిల్లా భారతి నగర్ డివిజన్‌లోని విజయ ఫ్యూచర్ కిడ్స్ పాఠశాలలో 22వ వార్షికోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి హాజరై విద్యార్థుల ప్రతిభను అభినందించారు. విద్యతో పాటు సంస్కారం, క్రమశిక్షణ కూడా ముఖ్యమని పేర్కొన్నారు.పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తున్న ప్రిన్సిపాల్ విజయ శ్రీ, చెరుకుపల్లి రాధాకృష్ణలను ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్య ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు.కార్యక్రమంలో ఎల్ఐజీ కాలనీ సొసైటీ అధ్యక్షుడు యాదగిరి రెడ్డి, డైరెక్టర్ సామ్యుల్ జాన్, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.


# నందిగామ మల్లన్న జాతరలో
# పాల్గొన్న ఎమ్మెల్యే జిఎంఆర్



నగర నిజం ఫిబ్రవరి 22 సంగారెడ్డి జిల్లా పటాన్చెరు మండలం నందిగామ గ్రామంలో ఆదివారం నిర్వహించిన శ్రీశ్రీశ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవం, జాతర కార్యక్రమాల్లో పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే జిఎంఆర్ ను ఘనంగా సన్మానించారు. స్వామి వారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో అమీన్పూర్ మాజీ ఎంపీపీ దేవానందం, సీనియర్ నాయకులు దశరథ రెడ్డి, వెంకటరెడ్డి, శ్రీశైలం, గోపాల్, సత్యనారాయణ, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# శ్రీ శ్రీ శ్రీ ఠాకూర్ అనుకూల
# చంద్ర బోధనలు ఆచరణీయం


**పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**



నగర నిజం ఫిబ్రవరి 22 సంగారెడ్డి జిల్లా పటాన్ చేరు నియోజకవర్గంబొల్లారం శ్రీ శ్రీ శ్రీ ఠాకూర్ అనుకుల్ చంద్ర బోధనలు ఆచరణీయమని.. ఆయన జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయమని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు.బొల్లారం డివిజన్ పరిధిలోని బతుకమ్మ ఘాట్ లో ఏర్పాటు చేసిన శ్రీ శ్రీ శ్రీ ఠాకూర్ అనుకుల్ చంద్ర 138వ జయంతి వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18వ శతాబ్దంలో సత్సంగ్ ఆశ్రమాన్ని నెలకొల్పి ప్రజలకు ప్రత్యేక దైవారాధన, సేవా, క్రమశిక్షణ అంశాలపై బోధనలు చేశారని తెలిపారు. దేశవ్యాప్తంగా తన ఆశ్రమాలను నెలకొల్పి ప్రజలలో ఆధ్యాత్మిక భావాలను పెంపొందించారని తెలిపారు. నేటితరం యువత ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిన్నారం మాజీ జెడ్పిటిసి బాల్ రెడ్డి, సిఐ రవీందర్ రెడ్డి, ఉత్సవ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# జిన్నారం మున్సిపాలిటీలో
# శివపార్వతుల కళ్యాణ మహోత్సవం

**పాల్గొన్నఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, జిన్నారం మాజీ జెడ్పీటీసీ కొలన్ బాల్ రెడ్డి**




నగర నిజం ఫిబ్రవరి 22 సంగారెడ్డి జిల్లా జిన్నారం మున్సిపాలిటీలో నిర్వహించిన శివపార్వతుల కళ్యాణ మహోత్సవం, ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన కార్యక్రమాలు భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలకు పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, జిన్నారం మాజీ జెడ్పీటీసీ కొలన్ బాల్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ఆవరణలో జరిగిన పూజా కార్యక్రమాల్లో పాల్గొని భక్తులకు ఆశీస్సులు అందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శివపార్వతుల కళ్యాణ మహోత్సవం ఆధ్యాత్మిక విలువలను పెంపొందించే మహోత్సవమని, ఇలాంటి కార్యక్రమాలు ప్రజల్లో ఐక్యత, భక్తి భావాన్ని పెంచుతాయని పేర్కొన్నారు. ఆలయ అభివృద్ధికి తమ వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు.జిన్నారం మున్సిపల్ చైర్మన్ జనార్దన్, వైస్ చైర్మన్ ప్రతాప్ రెడ్డి, సీనియర్ నాయకులు వెంకటేష్ గౌడ్, సురేందర్ గౌడ్, నూతన కౌన్సిలర్లు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.ఈ వేడుకలకు పరిసర ప్రాంతాల నుంచి భక్తులు భారీగా తరలివచ్చి శివపార్వతుల కళ్యాణ మహోత్సవాన్ని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సంప్రదాయ వేద మంత్రోచ్చారణల మధ్య జరిగిన ఈ కార్యక్రమం భక్తి వాతావరణంలో విజయవంతంగా ముగిసింది.

# టీచర్స్ ప్రీమియర్ లీగ్ సీజన్ వన్ క్రికెట్ టోర్నమెంట్

**ఉపాధ్యాయులకు క్రికెట్ టోర్నమెంట్**

**తాండూరు మండలం ఉపాధ్యాయులకు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డ్స్ అందజేత**

**సెలవు రోజు క్రికెట్ నిర్వహించడం పట్ల హర్షం వ్యక్తం చేసిన ఉపాధ్యాయులు**







నగరనిజం తాండూర్ ప్రతినిధి ఫిబ్రవరి 22:వికారాబాద్ జిల్లా తాండూర్ నియోజకవర్గ స్థాయిలో ఐకాన్ టీచర్స్ బషీరాబాద్ వారి సౌజన్యంతోటీచర్స్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ తాండూర్ లోని మహాత్మా జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాల మైదానంలో ఉపాధ్యాయులకు నిర్వహించడం జరిగింది.ఈ క్రికెట్ టోర్నమెంట్ పోటీలలో తాండూర్ నియోజకవర్గ స్థాయిలో గల యాలాల్, బషీరాబాద్, పెద్దెముల్, తాండూర్ మండలాలలోని ఉపాధ్యాయులు ఈ క్రికెట్ పోటీలలో ఉత్సాహంగా పాల్గొన్నారు.ఆదివారం రోజు గెలుపొందిన తాండూర్ మండల ఉపాధ్యాయులకు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డులను ఐకాన్ టీం నిర్వాహకులు అందజేశారు .ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తిలో గలిగిన ఉపాధ్యాయులమైన మేము యోగ క్రీడల ద్వారా వ్యక్తి జీవితంలో ఆరోగ్యం మెరుగు పరుచుకోవడానికి దోహద పడుతుందన్న ఉద్దేశంతో ఈ క్రీడా పోటీలను నిర్వహించారు . సెలవు రోజులలో పోటీలు నిర్వహించడం పట్ల తాండూరు నియోజకవర్గ మండల ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.సెమి ఫైనల్ మ్యాచ్, ఫైనల్ మ్యాచ్ ఆదివారం మార్చి ఒకటో తారీఖున నిర్వహించనున్నట్లు ఐకాన్ టీం నిర్వాహకులు ఈశ్వర్ గౌడ్ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఐకాన్ టీం బషీరాబాద్ మండల నిర్వాహకులు బి .ఈశ్వర్ గౌడ్, జోషి విజయకుమార్, రవికాంత్, మొగులప్ప, ఎల్ . శివ ప్రసాద్, వీరేశం, పిఆర్టియు బషీరాబాద్ మండల ప్రధాన కార్యదర్శి రవి సీనియర్ ఉపాధ్యాయులు నాగరాజు, మధుసూదన్ గౌడ్ , శ్రీనివాస్, సుభాష్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# తూప్రాన్ మున్సిపల్ చైర్మన్‌గా బొంది
# రజినీ రవీందర్ గౌడ్ బాధ్యతల స్వీకారం

**వైస్ చైర్మన్‌గా కొక్కొండ సమతా కాశిరెడ్డి ప్రమాణ స్వీకారం**

**అభివృద్ధే లక్ష్యమని స్పష్టం**





మెదక్ బ్యూరో : నగర నిజం : తూప్రాన్, ఫిబ్రవరి 22. తూప్రాన్ మున్సిపల్ కార్యాలయం ఆదివారం రాజకీయ సందడితో కళకళలాడింది. ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో ప్రజల తీర్పుతో నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్మన్ శ్రీమతి బొంది రజినీ రవీందర్ గౌడ్, వైస్ చైర్మన్‌గా ఎన్నికైన కొక్కొండ సమతా కాశిరెడ్డి లు లాంఛనంగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో యజ్ఞ హోమాలు, ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. పూజా కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి, కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది మరియు పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు. అనంతరం చైర్మన్ మరియు వైస్ చైర్మన్ అధికారిక కుర్చీలలో కూర్చొని బాధ్యతలు స్వీకరించారు. ప్రజల తీర్పు శిరసావహిస్తాం -- చైర్మన్ రజినీ గౌడ్ ఈ సందర్భంగా చైర్మన్ శ్రీమతి బొంది రజినీ రవీందర్ గౌడ్ మాట్లాడుతూ "తూప్రాన్ ప్రజలు మాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటాంఅని అన్నారు. ప్రజల తీర్పును శిరసావహిస్తూ పారదర్శక పరిపాలన అందిస్తానన్నారు. పట్టణ అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించి, తాగునీరు, రహదారులు, డ్రైనేజీ, పారిశుధ్యం, వీధి దీపాలు వంటి మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తాం" అని తెలిపారు. అధికార పక్షం ఎన్ని ఆటంకాలు సృష్టించినా, ప్రజల మద్దతుతో అన్ని సవాళ్లను అధిగమించి తూప్రాన్ అభివృద్ధికి పెద్దపీట వేస్తామని ఆమె స్పష్టం చేశారు. పట్టణాన్ని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దడం తమ లక్ష్యమని పేర్కొన్నారు. సమగ్ర అభివృద్ధికి కట్టుబాటు వైస్ చైర్మన్ సమతా కాశిరెడ్డివైస్ చైర్మన్ కొక్కొండ సమతా కాశిరెడ్డి మాట్లాడుతూ, "ప్రజలు ఇచ్చిన బాధ్యత ఎంతో గొప్పది. కౌన్సిలర్లతో సమన్వయం చేసుకుంటూ ప్రతి వార్డులో సమాన అభివృద్ధి సాధించేందుకు కృషి చేస్తాం. పారదర్శకత, బాధ్యతాయుత పరిపాలన మా ధ్యేయం" అని అన్నారు. రాజకీయ ప్రాధాన్యత సంతరించుకున్న పరిణామంతూప్రాన్ మున్సిపల్ పాలనలో ఈ మార్పు స్థానిక రాజకీయాల్లో కీలక పరిణామంగా మారింది. ఎన్నికల సమయంలో నెలకొన్న రాజకీయ పోటీకి ముగింపు పలుకుతూ, కొత్త బృందం బాధ్యతలు స్వీకరించడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. పట్టణ ప్రజలు కొత్త పాలకవర్గంపై భారీ ఆశలు పెట్టుకున్నారు.పూజా కార్యక్రమం అనంతరం మున్సిపల్ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు నూతన చైర్మన్, వైస్ చైర్మన్‌లకు శుభాకాంక్షలు తెలిపారు. గోమాతకు పూజలు చేసి మున్సిపల్ కార్యాలయ ప్రవేశం చేశారు. పూజల అనంతరం భారీ బాణసంచా పేల్చి మిఠాయిలు పంచుకున్నారు. ఈ కార్యక్రమం హర్షాతిరేక వాతావరణంలో ముగిసింది.

నగరనిజం

23 సోమవారం,ఫిబ్రవరి,2026

## శ్రీ పద్మావతి బ్యాంక్ ఎంప్లాయిస్ కాలనీలో మాజీ కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డికి సన్మానం





ఎల్బీనగర్, ఫిబ్రవరి 22 (నగర నిజం) బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని శ్రీ పద్మావతి బ్యాంక్ ఎంప్లాయిస్ కాలనీ అభివృద్ధి మరియు స్థానిక సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేసినందుకు, అలాగే 5 సంవత్సరాల పదవీకాలం పూర్తి చేసుకున్న సందర్భంగా జిహెచ్ఎంసి తాజా మాజీ కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డిని శ్రీ పద్మావతి బ్యాంక్ ఎంప్లాయిస్ కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా కాలనీ ప్రతినిధులు మాట్లాడుతూ, కార్పొరేటర్‌గా తన పదవీకాలంలో కాలనీ అభివృద్ధి పనులు చేపట్టడంతో పాటు ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేసినందుకు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందించినందుకు ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు రాజు గౌడ్, ప్రధాన కార్యదర్శి కిషన్, ఉపాధ్యక్షులు సుభాష్, కిరణ్, ప్రసాద్, శ్రీకాంత్, నరేష్, పార్టీ డివిజన్ ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి, బీజేవైఎం అధ్యక్షులు సురేష్ కుమార్, కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు మరియు కాలనీ వాసులు పాల్గొన్నారు.

## హయత్‌నగర్‌లో రోడ్ల అభివృద్ధికి వేగం బీటీ పనులను పరిశీలించిన కళ్లెం నవజీవన్ రెడ్డి



హయత్ నగర్, ఫిబ్రవరి 22 (నగర నిజం) హయత్‌నగర్ బస్ డిపో వెళ్లే మార్గంలో జాతీయ రహదారికి అనుసంధానంగా నిర్మిస్తున్న సర్వీస్ రోడ్లు మరియు కాలనీ లింక్ రోడ్ల బీటీ రోడ్ల పనులను స్థానిక తాజా మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, హయత్‌నగర్ ప్రాంతం వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో ప్రజల రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం అత్యంత అవసరమని తెలిపారు. జాతీయ రహదారి విస్తరణకు అనుగుణంగా సర్వీస్ రోడ్లు, కాలనీ లింక్ రోడ్లు బలమైన బీటీ రోడ్లుగా నిర్మించబడటం వల్ల స్థానిక ప్రజలకు ప్రయాణ సౌకర్యం మరింత మెరుగుపడుతుందని పేర్కొన్నారు. ప్రత్యేకంగా హయత్‌నగర్ బస్ డిపో పరిసర ప్రాంతాల్లో రోడ్ల పరిస్థితి మెరుగుపడితే ట్రాఫిక్ సమస్యలు తగ్గడంతో పాటు వ్యాపార కార్యకలాపాలు కూడా అభివృద్ధి చెందుతాయని అన్నారు. ఇదే విధంగా అన్ని లింక్ రోడ్లను ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రణాళికాబద్ధంగా బీటీ రోడ్లుగా నిర్మించాలని సంబంధిత అధికారులకు సూచించారు. పనులు నాణ్యతా ప్రమాణాలతో వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశిస్తూ, ప్రజల అవసరాలే తమ ప్రాధాన్యత అని, ప్రజలతో కలిసి అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తామని ఈ సందర్భంగా తెలిపారు.

## వనస్థలిపురంలోని ఖాన్ సాబ్ చికెన్ హలీంలో స్వచ్ఛమైన చికెన్ హలీం లభ్యం







వనస్థలిపురం/నగర నిజం : వనస్థలిపురం గురుద్వార్ వెళ్లేదారిలో ప్రొప్రైటర్లు మహమ్మద్ ముజామిల్ అలీ ఖాన్, మహమ్మద్ మోహిజ్ అలీ ఖాన్ నేతృత్వంలో ఏర్పాటు చేసిన ఖాన్ సాబ్ చికెన్ హలీం లో స్వచ్ఛమైన చికెన్ హలీం లభిస్తుంది. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ గత 30 సంవత్సరాల నుండి ఇక్కడ హలీం విక్రయిస్తున్నట్లు తెలిపారు. మా వద్ద 100 శాతం ప్యూర్ నెయ్యితో తయారుచేసిన చికెన్ హలీం లభిస్తున్నట్లు తెలిపారు. ధర కేవలం 80 రూపాయలు నుండి ప్రారంభమే అని అన్నారు. హలీం తో పాటు మా వద్ద డబల్ కమీఠా, కుర్బానీ కా మీఠా, కద్దుకా కీర్, సాయంత్రం 5 గంటల ముందు వస్తే దహివడ కూడా లభిస్తున్నట్లు తెలిపారు. తమ హలీం సెంటర్ కి వివిధ దూర ప్రాంతాల నుండి ఇక్కడికి విచ్చేస్తారని అలాంటి రుచి మేము ప్రజలకు అందజేస్తున్నామని అన్నారు. ధనలాపేక్షతో కాకుండా ఒక సర్వీస్ ఓరియంటెడ్ గా తక్కువ ధరలో స్వచ్ఛమైన హలీం అందించాలనే ఉద్దేశంతో ఇక్కడ ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. కావున ఒక్కసారి ఇక్కడికి విచ్చేయండి మా హలీమ్ రుచిని ఆస్వాదించండని కోరారు. మరిన్ని వివరాల కొరకు 7013976960 నెంబర్ కు సంప్రదించాల్సిందిగా కోరారు. ఇక్కడ ఎంతో రుచికరంగా స్వచ్ఛమైన చికెన్ హలీం లభిస్తుందని మేము దాదాపుగా ఎన్నో ఏళ్ల నుండి ఇక్కడ హలీం ఆస్వాదిస్తున్నామని, మీరు కూడా ఒకసారి ఇక్కడికి విచ్చేసి వీరి హలీం రుచిని ఆస్వాదించాల్సిందిగా అక్కడికి వచ్చే రెగ్యులర్ కస్టమర్స్ తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజ్ అలి ఖాన్, మావోజ్ అలీ ఖాన్, అమర్ అలీ ఖాన్, ముసేబ్ అలీ ఖాన్ పాల్గొన్నారు.

## మేడిపల్లిలోని త్రిశూల్ కిచెన్ హలిం మేళలో రుచికరమైన మటన్ అండ్ చికెన్ హలీం లభ్యం







మేడిపల్లి/ నగర నిజం : మేడిపల్లి లోని పిల్లర్ నెంబర్ 100 దగ్గర పోలీస్ స్టేషన్ పక్కన గల త్రిశూల్ కిచెన్ వద్ద ప్రొప్రైటర్ మహమ్మద్ ఇంతియాజ్ షరీఫ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన త్రిశూల్ కిచెన్ హలిం మేళ లో రుచికరమైన స్వచ్ఛమైన నెయ్యితో తయారు చేయబడిన మటన్ అండ్ చికెన్ హలీం లభిస్తుంది. ఈ సందర్భంగా ప్రొప్రైటర్ మహమ్మద్ ఇంతియాజ్ షరీఫ్ మాట్లాడుతూ గత రెండేళ్ల నుండి ఇక్కడ మటన్ అండ్ చికెన్ హలీం విక్రయిస్తున్నట్లు తెలిపారు. అయితే అందులో ప్యూర్ నెయ్యి, కాజు మిశ్రమాలతో, ఒక ఎగ్ కలిపి హలీం అందిస్తున్నట్లు తెలిపారు. ఒక్కసారి ఇక్కడికి విచ్చేసి మా హలీమ్ రుచిని ఆస్వాదించాలని కోరారు. మరిన్ని వివరాల కొరకు 8688106875 నెంబర్ కు సంప్రదించాల్సిందిగా సూచించారు. ఇక్కడ ఎంతో రుచికరంగా స్వచ్ఛమైన చికెన్ హలీం లభిస్తుందని మేము దాదాపుగా ఎన్నో ఏళ్ల నుండి ఇక్కడ హలీం ఆస్వాదిస్తున్నామని, మీరు కూడా ఒకసారి ఇక్కడికి విచ్చేసి వీరి హలీం రుచిని ఆస్వాదించాల్సిందిగా అక్కడికి వచ్చే రెగ్యులర్ కస్టమర్స్ తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు.



## హోల్ సేల్ రేట్‌లో చికెన్ హలీం

**ఎల్బీనగర్/ నగర నిజం:ఎల్బీనగర్ లోని ఇబ్రహీంపట్నం బస్ స్టాప్ వద్ద మానుఫాక్చర్ ఉంది అందులో స్పెషల్ ప్యూర్ నెయ్యితో హోల్ సేల్ చిక్కెన్ హలీం లభిస్తుంది. కేజీ ధర కేవలం 160 రూపాయలు. టైం వచ్చేసి మధ్యాహ్నం 3 గంటల లోపు లభిస్తుంది. ఎవ్వరికైనా కావాలని అనుకుంటే 9392495445 నెంబర్ కు సంప్రదించండి.**

## జగిత్యాల జిల్లాలో ప్రజావాణి కార్యక్రమం సోమవారం నుంచి పునఃప్రారంభం -కలెక్టర్ బి . సత్యప్రసాద్



జగిత్యాల్ ఫిబ్రవరి 22 (నగర నిజం) జగిత్యాల జిల్లాలో మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో తాత్కాలికంగా నిలిపివేసిన ప్రజావాణి కార్యక్రమాన్ని సోమవారం నుంచి యథావిధిగా కొనసాగించనున్నట్లు జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ తెలిపారు.ఎన్నికల ప్రక్రియ కారణంగా కొంతకాలం విరామం ఇచ్చిన ప్రజావాణి కార్యక్రమం ఇకపై సాధారణంగా నిర్వహించబడుతుందని ఆయన వెల్లడించారు. ప్రజలు తమ సమస్యలను, వినతిపత్రాలను సోమవారం జరిగే కార్యక్రమంలో సమర్పించుకోవచ్చని సూచించారు.ఫిర్యాదుదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.

## మాధవ్‌నగర్‌లో విద్యుత్ అంతరాయానికి చెక్ ప్రమాదకర చెట్ల కొమ్మల తొలగింపు





ఎల్బీనగర్, ఫిబ్రవరి 22 (నగర నిజం) ఎల్బీనగర్ నియోజకవర్గం కర్మాన్ ఘాట్ డివిజన్ పరిధిలోని మాధవ్‌నగర్ కాలనీలో నెలకొన్న కరెంట్ సమస్య పరిష్కారంలో భాగంగా విద్యుత్ తీగలకు ఆనుకుని ప్రమాదకరంగా ఉన్న చెట్ల కొమ్మలను అధికారులు తొలగించారు. ఎలక్ట్రికల్ డీఈ రాజేందర్, బైరమలగూడ ఎలక్ట్రికల్ ఏఈ పర్వతాలు ఆధ్వర్యంలో జీహెచ్ఎంసీ సిబ్బంది సహకారంతో చెట్ల కొమ్మల తొలగింపు కార్యక్రమం నిర్వహించారు. విద్యుత్ తీగలకు తగులుతున్న చెట్ల కారణంగా తరచూ విద్యుత్ అంతరాయం ఏర్పడడంతో పాటు ప్రమాదం సంభవించే అవకాశం ఉండటంతో ఈ చర్యలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. చెట్ల కొమ్మలను పూర్తిగా తొలగించడం ద్వారా కాలనీలో విద్యుత్ సరఫరా సమస్యకు ఉపశమనం కలిగిందని స్థానికులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాధవ్‌నగర్ కాలనీ అధ్యక్షుడు గోపాల్ ముదిరాజ్ మాట్లాడుతూ, ఎన్నో రోజులుగా ఉన్న సమస్యను పరిష్కరించేందుకు సహకరించిన ఎలక్ట్రికల్ శాఖ అధికారులు మరియు జీహెచ్ఎంసీ సిబ్బందికి కాలనీ తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కాలనీ ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని వెంటనే స్పందించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ సభ్యులు రమ, విజయ్, సేనా రెడ్డి, ఉయ్యాల యాదయ్య గౌడ్, డాక్టర్ ప్రణీత్, కృష్ణసాగర్, సత్తయ్య, సాగర్ పాల్గొన్నారు. అలాగే జీహెచ్ఎంసీ ట్రీ కటింగ్ సూపర్వైజర్ ఆనంద్, ఎలక్ట్రికల్ లైన్‌మ్యాన్ ప్రవీణ్, మహేందర్, నరసింహ, బలరాం తదితరులు పాల్గొన్నారు.

## మహిళ సంఘం భవన నిర్మాణనికి శంకుస్థాపన



గట్టుప్పల.ఫిబ్రవరి22.నగరనిజం: గట్టుప్పల మండలంలోని వెల్మకన్నె గ్రామంలో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో మంజూరైన రూ.10 లక్షల వ్యయంతో మహిళ సమాఖ్య సంఘ భవన నిర్మాణానికి,రూ.2 లక్షలతో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో టాయిలెట్ల నిర్మాణానికి ఆదివారం సర్పంచ్ రావుల స్వప్న రమేష్ భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు.మహిళల అభివృద్ధి లక్ష్యంగా పాఠశాల పరిశుభ్రత విద్యార్థినుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని సర్పంచ్ రావుల స్వప్న రమేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గంగబోయిన మహేష్, వార్డు సభ్యులు,విద్యా కమిటీ చైర్మన్,ఉపాధ్యాయులు,మహిళా సంఘ ప్రతినిధులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఐస్ మేక్ రిఫ్రిజరేషన్ లిమిటెడ్ క్యు3లో 39 శాతం ఆదాయ వృద్ధి



హైదరాబాద్, 22 ఫిబ్రవరి (నగర నిజం) :పారిశ్రామిక వాణిజ్య శీతలీకరణ పరిష్కారాల రంగంలో ప్రముఖ సంస్థగా ఉన్న ఐస్ మేక్ రిఫ్రిజరేషన్ లిమిటెడ్ ఆర్థిక సంవత్సరం 2025--26 మూడవ త్రైమాసిక ఫలితాలను ప్రకటించింది. డిసెంబర్ 31, 2025తో ముగిసిన క్యు3లో సంస్థ 39 శాతం స్థిరమైన ఆదాయ వృద్ధిని నమోదు చేసింది.ఏకీకృత ప్రాతిపదికన కార్యకలాపాల ద్వారా వచ్చిన ఆదాయం క్యు3 ఎఫ్ వై 26లో రూ.153.36 కోట్లకు చేరుకుంది. గత ఆర్థిక సంవత్సరం ఇదే త్రైమాసికంలో నమోదైన రూ.110.56 కోట్లతో పోలిస్తే గణనీయమైన వృద్ధి కనిపించింది.ఈ త్రైమాసికంలో పన్నుకు ముందు లాభం రూ.1.90 కోట్లుగా నమోదైంది. గత సంవత్సరం క్యు3లో ఇది రూ.3.59 కోట్లుగా ఉంది. పన్ను తర్వాత లాభం రూ.1.45 కోట్లుగా నిలిచింది. గత ఆర్థిక సంవత్సరం ఇదే కాలంలో ఇది రూ.2.81 కోట్లు. ఒక్కో షేరుకు ఆదాయం రూ.0.93గా నమోదైంది. ఆర్థిక వ్యయాలు పెరగడం విస్తరణకు సంబంధించిన తరుగుదల ఉన్నప్పటికీ సంస్థ లాభదాయకతను కొనసాగించింది.డిసెంబర్ 31, 2025తో ముగిసిన తొమ్మిది నెలల కాలానికి సంస్థ ఏకీకృత ఆదాయం రూ.412.35 కోట్లకు చేరుకుంది. ఈ కాలంలో పన్నుకు ముందు లాభం రూ.2.83 కోట్లు కాగా పన్ను తర్వాత లాభం రూ.2.01 కోట్లుగా ఉంది.ఈ సందర్భంగా సంస్థ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ చంద్రకాంత్ పి. పటేల్ మాట్లాడుతూ ఐస్ మేక్ సంస్థ ఆవిష్కరణలు, విశ్వసనీయత, దేశంలోని కోల్డ్ చైన్ మౌలిక సదుపాయాల అభివృద్ధిపై దీర్ఘకాలిక నిబద్ధతతో ముందుకు సాగుతోందని తెలిపారు. ఆహార ప్రాసెసింగ్, హోటల్ రెస్టారెంట్ కేటరింగ్, ఔషధ పరిశ్రమ, పారిశ్రామిక శీతలీకరణ రంగాల్లో పెరుగుతున్న డిమాండ్ కొత్త అవకాశాలను అందిస్తోందని అన్నారు.చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఎం. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ సంస్థ మార్కెట్ కార్యకలాపాలను విస్తరించడంపై దృష్టి సారించిందని తెలిపారు. కస్టమర్ అనుసంధానాన్ని మరింత బలోపేతం చేస్తూ విభిన్న ఉత్పత్తుల పోర్ట్‌ఫోలియో, విస్తరిస్తున్న మార్కెట్ పరిధితో స్థిరమైన వృద్ధిని సాధించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని పేర్కొన్నారు.

Edited & printed and owner,publisher Yela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed Y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor Yela purushotham.(H.O) : plot no:31,H-No 1-13,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.(PRGI) .PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

నగరనిజం

23 సోమవారం,ఫిబ్రవరి,2026

# చిట్ల నర్సింహ ముదిరాజ్ దశదినకర్మకు రాజకీయ నాయకుల హాజరు




గడ్డిపోతారం కాజిపల్లి, 22, ఫిబ్రవరి (నగర నిజం) :హైదరాబాద్ జిల్లా గడ్డిపోతారం కాజిపల్లి గ్రామానికి చెందిన చిట్ల నర్సింహ ముదిరాజ్ అకాల మరణం పట్ల గ్రామం మొత్తం తీవ్ర విషాదంలో మునిగిపోయింది. ఆయన దశదినకర్మ కార్యక్రమం కాజిపల్లిలో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టెలికం బోర్డు నెంబర్ బైండ్ల కుమార్, దిశా కమిటీ సభ్యులు సుజాత, పటాన్ చెరువు భారత రాష్ట్ర సమితి పార్టీ అధ్యక్షుడు సీనియర్ నాయకుడు అడ్వకేట్ బి నాగరాజు యాదవ్, భారత రాష్ట్ర సమితి హైదర్షగోట్ చింతల శ్రీనివాస్ ముదిరాజ్ హాజరయ్యారు. చిట్ల నర్సింహ ముదిరాజ్ ఆప్యాయ స్వభావం, స్నేహసౌహార్దం, సామాజిక సేవా దృక్పథంతో అందరికీ చేరువైన వ్యక్తిగా గ్రామ ప్రజలు గుర్తు చేసుకున్నారు. ఆయన ఆకస్మిక మరణం స్థానికులను తీవ్రంగా కలచివేసిందని తెలిపారు. బంధువులు, స్నేహితులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో కార్యక్రమానికి చేరుకొని కుటుంబ సభ్యులను పరామర్శించారు. నర్సింహ ముదిరాజ్ ఎవరైనా కష్టంలో ఉంటే ముందుగా సహాయం చేసేవారని, ఆయన లేని లోటు తీరదని పలువురు భావోద్వేగంగా పేర్కొన్నారు. కాజిపల్లి పరిసర ప్రాంతాల ప్రజలు ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థనలు నిర్వహించారు. రాజకీయ నాయకులు, పార్టీ కార్యకర్తలు చిత్రపటాలకు పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. చిట్ల శివ కుమార్ ముదిరాజ్ కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ చింతా మహేందర్ ముదిరాజ్, భారతీయ జనతా పార్టీ పటాన్ చెరువు జ్యోతి, నాగాసాని జగదీష్ ముదిరాజ్ ఇతరులు పాల్గొన్నారు.

# విజ్ఞాన్స్ యూనివర్సిటీలో ఘనంగా ముగిసిన 'స్కిల్-స్ప్రింట్ 2.0' హ్యాకథాన్






ఫిబ్రవరి 22(నగర నిజం) :యాదాద్రి భువనగిరి జిల్లా, భూదాన్ పోచంపల్లి మండలం, దేశ్‌ముఖిలోని విజ్ఞాన్స్ యూనివర్సిటీలో 'స్కిల్-స్ప్రింట్ 2.0' పేరుతో నిర్వహించిన 24 గంటల సుదీర్ఘ హ్యాకథాన్ శనివారం ఘనంగా ముగిసింది. సీఎస్ఈ (జూజు), ఏసీఎస్ఈ (ూజూజు) డిపార్ట్‌మెంట్ ల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ హ్యాకథాన్ శుక్రవారం ఉదయం 9 గంటలకు ప్రారంభమై.. శనివారం ఉదయం 9 గంటల వరకు నిరంతరాయంగా కొనసాగింది. ప్రధానంగా 'సస్టైనబిలిటీ ఒ ఎన్విరాన్మెంట్' అంశంపై విద్యార్థులు తమ వినూత్న ప్రాజెక్టులను ప్రదర్శించారు. తమ మేధస్సుకు పదును పెట్టి, పర్యావరణ పరిరక్షణకు ఉపయోగపడే సాఫ్ట్‌వేర్ మరియు హార్డ్‌వేర్ పరిష్కారాలను రూపొందించారు. విద్యార్థులు రూపొందించిన ప్రాజెక్టులను గ్లోబల్ డేటా కంపెనీకి చెందిన డెవలప్‌మెంట్ మేనేజర్ శివ కుమార్ బొమ్మి, ప్రాక్టీస్ హెడ్ శీరం నాగేశ్వర రావులు 'టెర్మినల్ ఎవాల్యుయేటర్స్'గా వ్యవహరించి నిశితంగా పరిశీలించారు. విజేతలుగా నిలిచిన విద్యార్థులకు నగదు బహుమతులు అందజేశారు.

**వినూత్న ఆలోచనలతో అద్భుతాల సృష్టి: డైరెక్టర్ ప్రొఫెసర్ వైవీ దాసేశ్వర రావు**

కార్యక్రమంలో భాగంగా విజ్ఞాన్స్ యూనివర్సిటీ డైరెక్టర్ ప్రొఫెసర్ వైవీ దాసేశ్వర రావు ప్రసంగిస్తూ.. ప్రతి ఒక్క విద్యార్థి సమాజానికి, ప్రజలకు ఉపయోగపడేటువంటి తమ వినూత్న ఆలోచనలను ఆచరణలోనికి తీసుకురాగలిగితే అద్భుతాలు సృష్టించవచ్చని అన్నారు. ఇటువంటి హ్యాకథాన్‌లు విద్యార్థులలో టీమ్ వర్క్ మరియు ప్రాక్టికల్ ఆలోచనా దృక్పథాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. విద్యార్థులు కేవలం పుస్తక జ్ఞానానికే పరిమితం కాకుండా, ఇష్టంతో కొత్త ప్రయోగాలు చేయడం ద్వారా ఇంజినీరింగ్ రంగం పరంగా క్లిష్ట సమస్యలకు పరిష్కారాలు వెతకాలని సూచించారు. సివిల్, మెకానికల్, ఎలక్ట్రికల్, రవాణా, వ్యవసాయం వంటి ఏ రంగం తీసుకున్నా అందులో ఇంజినీర్ల పాత్రే కీలకమని, విద్యార్థులు తమ ఐడియాలను స్టార్టప్స్‌గా మార్చుకుని పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని ఆయన ఆకాంక్షించారు.

**సాంకేతికతతో సామాజిక పరిష్కారాలు: అడ్వైజర్ డాక్టర్ పూనం మాలకొండయ్య**

విజ్ఞాన్స్ యూనివర్సిటీ అడ్వైజర్, రిటైర్డ్ ఐఏఎస్ డాక్టర్ పూనం మాలకొండయ్య మాట్లాడుతూ.. మారుతున్న కాలానికి మరియు సాంకేతిక విప్లవానికి అనుగుణంగా విద్యార్థులు నిరంతరం తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలని పిలుపునిచ్చారు. సమాజం ఎదుర్కొంటున్న పర్యావరణ మరియు సామాజిక సవాళ్లకు సాంకేతికత ద్వారా శాశ్వత పరిష్కారాలు చూపాల్సిన బాధ్యత యువ ఇంజినీర్లపై ఉందన్నారు. ముఖ్యంగా సస్టైనబిలిటీ వంటి అంశాల్లో విద్యార్థులు చూపిన చొరవను ఆమె అభినందించారు. విద్యార్థులు తమ కమ్యూనికేషన్ మరియు మేనేజ్‌మెంట్ స్కిల్స్‌ను అప్‌డేట్ చేసుకుంటూ గ్లోబల్ లీడర్లుగా ఎదగాలని ఆమె దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా విభాగాల డీన్లు, డైరెక్టర్లు, హెచ్ఓడీలు, అధ్యాపక బృందం, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కొత్తపేట డివిజన్ బిజెపి అధ్యక్షుడు మంచి రాజేష్ ఘనంగా జన్మదిన వేడుకలు



కొత్తపేట, 22 ఫిబ్రవరి (నగర నిజం) :కొత్తపేట డివిజన్ బిజెపి పార్టీ అధ్యక్షుడు మంచి రాజేష్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాజేష్ అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై సందడి చేశారు. జై శ్రీరామ్ సేవా సమితి అధ్యక్షుడు ఠాకూర్ ఉపేందర్ సింగ్ చౌహాన్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి రాజేష్‌ను సన్మానించారు. ఈ సందర్భంగా ఠాకూర్ ఉపేందర్ సింగ్ మాట్లాడుతూ, మంచి రాజేష్ ప్రజల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న నాయకుడని అన్నారు. డివిజన్ అభివృద్ధి కోసం అంకితభావంతో పని చేస్తున్న రాజేష్ సేవలు ప్రశంసనీయమని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి చేరాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.